## కురుస్తున్న వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**సీతారామపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో వరిపంట 175 ఏకరాలలో సాగులో వున్నట్లు మండల వ్యవసాయాధికారి పి.చెన్నార్రెడ్డి తెలిపారు. ఇటీవల తుఫాన్ వలన కురుస్తున్న వర్షాలకు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అధికంగా వున్న వర్షపునీటిని పొలాల నుండి తీసివేయాలని రైతులను కోరారు.వర్షానికి 33 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ సిబ్బంది నష్టపరిహార నివేదికను తయారు చేసి ఉన్నతా ధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. వర్షం ఆగినంత వరకు వరి కోతలు జరపవద్దని కోరారు. మొక్కజొన్న ,సజ్జ పంటలు పంటకోతలు పూర్తి అయినట్లు తెలిపారు.కంది ,ఉలవ పంటలకు ఈ వర్షం మేలుచేస్తుందని తెలిపారు.

## తుఫాన్ కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**కావలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన రాగల రెండు రోజుల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సన్నీ వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రానున్న రెండు రోజుల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కులుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలు ఉన్నందున కావలి, బోగోలు, అల్లూరు, విడవలూరు మండలాల్లోని సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జోరు వానలు కురిసే సమయంలో బయటికి ఎవరు రాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పూరి ఇళ్లలో నివసించే ప్రజలు సమీపంలో ఉన్న తుఫాన్ షెల్టర్ భవ నలల్లోకి గాని, స్కూల్ భవనాలలోకి కానీ వెళ్లి తల దాచుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.

## సురక్షిత ప్రాంతానికి గిరిజనులు తరలింపు



**కొడవలూరు,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక గిరిజన కాలనీ గిరిజ నులను భారీ వర్షాలు ఎక్కువ ఉండడం వలన సుర క్షిత ప్రాంతానికి తరలింపు చేసినట్లు స్థానిక తహ శీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినా యక కాలనీలో వర్షం వలన నీటి నిల్వ ఎక్కువగా ఉండడం, రాత్రి సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు అయితే పెను ప్రమాదం ఉంటుందని ముందస్తు జాగ్రత్తగా 40 మంది చిన్న పెద్ద గిరిజనులను నార్త్ రాజుపాలెం లో ఉన్న ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో సురక్షితంగా చేర్చడం జరిగింది.గిరిజనులకు అవసరమైన వసతులను కూడా ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వర్షాలు తగ్గు మొహం పడేంతవరకు పాఠశాలలోనే ఉంచడం జరుగుతుందని, రెవెన్యూ సిబ్బంది, వాచ్ మెన్ కూడా గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగింది.

## అందుబాటులోనే ఉంటాం.. అధైర్య పడవద్దు



**కోవూరు, అక్టోబరు 22ప్రభాతవార్త :** భారీ వర్షాల వలన ప్రమాదం పొంచి ఉన్న లోతట్టు ప్రాంతాలను బుధవారం వైసీపీ నాయకులు పరిశీలిఒచారు. స్థానిక గాంధీ గిరిజన కాలనీ, కోవూరు చెరువు సమీపంలోని పెద్ద కాలువ గుర్రపు డెక్కతో నిండిపోయి పై నుంచి వచ్చే వరదనీరు సరిగా ప్రవహించే పరిస్థితి లేకపోవడంతో ఆ వరద నీరు గాంధీ గిరిజన కాలనీ ఎక్కడ ముంపుకు గురవుతుందో అని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి వెళ్లిన వైసీపీ జిల్లా రైతు అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డిలు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటామని, ధైర్యంగా ఉండాలని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జుబేర్ ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో 7వ రోజు బిక్ష కార్యక్రమం



**రాపూరు,అక్టోబరు22ప్రభాతవార్త :** మండల కేంరద మైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా ఎడవ రోజైన బుదవారం అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంబం సందర్బంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశదీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారికి పూజలు నిర్వహించారు. 7వ రోజు అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తలుగా మల్కిపురంకు చెందిన వి. సూర్యనారాయణ, సుశీల దంపతులు, వారి పిల్లలు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ స్వాతి, డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ శాంతి, ఝాన్సీ రాణీ, దిషలు వ్యవహరించారు.

## హరిజనవాడ రోడ్లు బురదలో మునిగిపోయాయి



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు హరిజనవాడ ప్రజలు అసహనంతో ఉవ్వెత్తున ఎగసిపడుతు న్నారు. సుమారు 150 కుటుంబాలు నివసించే ఈ వాడ, ప్రతి పంచాయతీ ఎన్నికల్లో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. రెండు వార్డుల ఓటర్లతో ఈ ప్రాంతం ఎవరిని గెలిపిస్తే, వారే సర్ప ంచ్ అవుతారు అన్న మాట ఇక్కడ చక్కగా వినిపిస్తుంది.– అయితే అటు నాయకులు, ఇటు అధికారులు: ఇక్కడి ప్రజల సమస్యలపై చుక్కెదురుగా స్పందించడం లేదు. రాబోయే జనవరిలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నా, హరిజనవాడ రోడ్ల పరిస్థితి కంటకమయంగా మారింది.

**– చిన్నపాటి వర్షం పడితే చాలు:**వీధంతా మట్టి, బురద, చెత్తతో నిండిపోతుంది.పిల్లలు స్కూల్‌కి వెళ్లాలంటే కాలువల్లో నడవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లోంచి బయటకి రావాలంటే రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి కాలు జారి పడిపోతున్నాం, బైక్ చక్రాలు మునిగిపోతున్నాయి అని యువకులు వాపోతున్నారు. 22 సంవత్సరాలుగా రోడ్ల దుస్థితి అలాగే కొనసాగుతోందని ప్రజలు వాపోతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండి దోమల పెరుగుదలతో డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి. ప్రభుతా ్వలు మారుతున్నాయి కానీ మా రోడ్లు మాత్రం మారట్లేదు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తారు, గెలిచాక మమ్మల్ని మరచిపోతారు అని ప్రజల ఆవేదన వినిపిస్తోంది.పంచాయతీ కార్యదర్శి దగ్గర నుంచి మం డల అధికారుల వరకు పలు సార్లు ఫిర్యాదు చేసినా ప్రతిస్పందన శూన్యం. మా వీధుల్లో వెంటనే సిసి రోడ్లు వేయాలి. వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. ఇక బురదలో జీవించడం మాకు అసాధ్యం అని ప్రజలు గళమెత్తుతున్నారు. రాజకీయంగా ప్రభావం చూపే హరిజనవాడను పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు అని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## ముంపు ప్రాంతాలు పరిశీలిన తహశీల్దార్ చంద్రశేఖర్



**విడవలూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండలంలోని భారీ వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదయిందని లోతట్టు గ్రామ పంచాయతీ ఊటుకూరు పల్లిపాలెం గ్రామాన్ని తహశీల్దార్ కె. చంద్రశేఖర్, ఎస్సై పి. నరేష్ పర్యవేక్షించారు. సోమశిల నుండి పెన్నా నది కు వరద ప్రవాహం ఎక్కువగా చేరడంతో రోడ్లకట్టుదిట్టాన్ని ఇరువైపుల పరిశీలన చేశారు .ప్రజలతో మాట్లాడుతూ సముద్రంలోకి, పెన్నా నదికి ఎవరు కూడా వేటకు వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం, ప్రజలకు మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, పి ఆర్ ఏ ఈ శ్యాంసుందర్ రెడ్డి,ఆర్ అండ్ బి జే ఈ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఎఫ్టిఒ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా ఉంటాం : తహసిల్దారు రమాదేవి



**మనుబోలు అక్టోబర్ 22 ప్రభాతవార్త :** వర్షాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాము గిరిజనులకు అండగా ఉంటామని తహసిల్దారు రమాదేవి తెలిపారు. మండలంలోని ఎల్ఎన్‌పురం ,సంగమేశ్వర గిరిజన కాలనీలను బుధవారం పరిశీలించారు. వర్షాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. వర్షాలకు ఇబ్బంది కలిగితే సమాచారం ఇస్తే పునరావాస కేంద్రానికి తరలిస్తామన్నారు. ఏమైనా సాయం కావాలన్నా తక్షణం స్పందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అరుణ్ తేజా, ఏఎన్ఎం ప్రమీలా, ఎంఎల్‌హెచ్‌సి.సుప్రజ తదితరులున్నారు.

## అకాల వర్షాలతో ఇబ్బందుల్లో ప్రజలు





**కోవూరు, అక్టోబరు 22ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు కాలనీల్లోని రహదారులు పూర్తిగా నీటితో నిండిపోయాయి. పాదాచారులు సైతం ఈ రహదారులు గుండా రాలేని పరిస్థితి ఏర్పడింది. కూలీ నాలీ పనులు చేసుకునే వారికి ఈ వర్షాలు ఆటంకంగా మారాయి. ఈ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఇంకా వ్యవసాయ పనులను ముమ్మరం చేసిన దాఖలాలు లేవు. పలు చోట్ల సిమెంట్ రోడ్లపై భారీ స్థాయిలో నీరు ప్రవహించి ద్విచక్ర వాహనదారులను సైతం ఇబ్బందులకుగురి చేసింది.

**– జేసీబీతో ప్రత్యేక చర్యలు**

కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షపునీరు బయటకు పోలేక ఆగి ఉన్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న కోవూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు జేసీబీని ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తీసి వర్షపునీరు బయటకు పోయేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు పంచాయతీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమణ నిర్మాణం తొలగించిన టౌన్ ప్లానింగ్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 22,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక హరనాధపురం ప్రాంత ంలోని కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని బుధవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నేతృతంలో సిబ్బంది తొలగి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ ఒక ప్రకటనలో కార్పొరేషన్ స్థలాలు, ప్రభుత్వ భూములు, రోడ్లు, డ్రైను కాలువలను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తప్పనిసరిగా తొలగించి వేస్తామని హెచ్చరించారు.

## ప్రమాదంలో గాయపడ్డ పెయింటర్‌కు అషోసియేషన్ ఆర్థిక సాయం



**రాపూరు,అక్టోబరు22ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు హరిజనవాడకు చెందిన పెయింటర్ రేవూరు సంతోష్‌కు రాపూరు పెయింటర్ అషోసియేషన్ తరపున రూ. 31 వేల ఆర్థిక సాయం అందించారు. రాపూరుకు చెందిన పెయింటర్ సంతోష్ గత నెల 30వ తేది పెయింటింగ్ పనులు చేస్తూ సైదాపురం మండలం, కొమ్మిపాడు గ్రామం వద్ద కరంటు తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. నిరుపేద అయిన సంతో ష్‌ను ఆదుకునేందుకు పెయింటర్ అసోషియేషన్, రాపూరు టౌన్ పెయింట్ షాప్ వారి సహకారంతో ఈ ఆర్థిక సాయాన్ని ఆందజేశారు. ఈ సందర్బంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెయింటింగ్ వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం రమణయ్య, షేక్ కాలేషా, దేవరపాటి వెంకటయ్య, మేరిక నరసింహులు, పుట్టా లక్ష్మయ్య తదితరులున్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో ఆకాశ దీపోత్సవం



**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా ఆల య ప్రాంగణంలో ఆకాశదీపోత్సవ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వ హణాధికారి ఆర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పాలక మండలి సభ్యులు ఆకాశదీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి వారి ద్వజస్తంభం వద్ద ప్రత్యేక కంచు పాత్రలో దీపం ను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆకాశదీపోత్సవంను దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్దానం చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,పాలక మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగరసుధాకర్, ఆలయ అర్చకులు సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా పరివాహ ప్రాంత వాసులకు తహసిల్దారు భరోసా



**కలువాయి అక్టోబర్ 22 ప్రభాతవార:** గత నాలుగు రోజుల నుండి ఏడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతాలలో తహసిల్దారు డబ్బుగుంట వెంకటేశ్వర్లు ,రెవిన్యూ బృందం పర్యటించారు. కాగా వెంకటరెడ్డిపల్లి పరివాహ ప్రాంతాలలోని గుంటలలో జీవనం సాగిస్తు గుడారాలలో తలదాచుకుంటున్న పలు గిరిజన కుటుంబాలను ఆప్రాంతం నుండి సురక్షింత ప్రాంతానికి తరలించి వారికి కావాల్సిన బియ్యం ,పప్పులు, కూరగాయాలు, వంట సరుకులను తహసిల్దారు అందజేశారు. వర్షాల ప్రభావం వల్ల ఎటువంటి ప్రాణ ఆస్తినష్టం జరగకుండా మండలంలోని రెవిన్యూ సిబ్బంది పలు జాగ్రత్తలు చేపట్టాలని తహసిల్దారు ఆదేశాలు జారి చేశారు.

## కుండపోతు వర్షం : కన్నీటి పర్యంతం అయిన అన్నదాతలు



**కలువాయి అక్టోబర్ 22 ప్రభాతవార్త :** వరి మొదటి కారు పండించిన రైతులు ధాన్యం చేతికి వచ్చినా రానుట్లే తరహాలో కొందరు రైతులు నిలువ వుంచిన ధాన్యం వర్షాల కారణంగా గతంలో అమ్ముకోకపోవడం ఒక ఎత్తైతే,ప్రస్తుత తరహాలో రెండోవ కారు పండించి రైతులకు వర్షాల ప్రభావం వల్ల మరలా అదే తరహాలో కుదేలు పడ్డారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని పలు గ్రామాలలో వరిపండించిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వెంకటరెడ్డిపల్లి పెన్నా పరివాహక ప్రాంతంలో 190 ఏకరాలకు పైగా కోతకు వచ్చిన వరి నీట మునగడంతో రైతులు కంట కన్నీరు పెట్టుకున్నారు.ఈ ఘటనపై పర్యటించిన మండల వ్యవసాయాధికారిణి కళారాణి ఇప్పటి వరకు 199 హెక్టార్లకు పైగా వరి నష్టం వాటిల్లిందని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని ఆమె తెలిపారు.

## ప్రజల్ని అప్రమత్తం చేసిన తహసిల్దారు,డిప్యూటి తహసిల్దారు





**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు వద్ద పెన్నా ప్రవాహాన్ని తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు పరిశీలి ంచారు. అనంతరం ఎస్‌టి కాలనీని సందర్శించారు. అక్కడ ప్రజలకు పూర్తి స్దాయిలో భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మంగలకట్ట కాలనీలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు బయ టకు రావాలంటే తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొ ంటున్నారు. ఈమేరకు డిప్యూటి తహసిల్దారు భాగ్యలక్ష్మీ పరిశీలించారు. స్దానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీరు, పారిశుద్ద్యం వీదిలైట్లు లేకపోవడంతో పాముల బెడద ఎక్కువగా ఉందని స్దానికులు ఆమె దృష్టికి తీసుకొని రావడంతోవెంటనే స్పందించిన ఆమె స్దానిక అధికారులతో మాట్లాడి పారిశుద్ద్యం, త్రాగునీరు,వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

## మైనర్ బాలికను వేదించిన కేసులో ముగ్గురు అరెస్టు

**సైదాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** మండలంలో ఓ మైనర్ బాలికను వేదించి బలవంతంగా తీసుకెళ్లడానికి ప్రయత్నించిన వారిపై ఫోక్సో చట్టం మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ముద్దాయిలైన నన్నెం ప్రేమ్ రాజ్, చింతా సాయి నివాస్, గానుగపెంట శరత్ కుమార్‌లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



**సైదాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తురిమెర్ల, గిద్దలూరు, ఊటుకూరు గ్రామాల్లో ఉన్న సచివాలయాలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఎంపీడీవోతో పాటు డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మనుబోలు అక్టోబర్ 22 ప్రభాతవార్త :**మనుబోలు మండలంలోని కాగితాలపూరు క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఢీకొనడంతో కొండూరు సుప్రజ (40) మృతి చెందింది. స్దానికుల వివరాల మేరకు మృతురాలు తన పుట్టినిల్లు అయిన గొట్లపాళెం నుండి కాగితాలపూరికి బైకుపై వెళుతు రోడ్డుదాటే క్రమంలో వెనుక నుండి వేగంగా వ్యాన్ బైకును ఢీకొనడంతో ఆ మహిళ అక్కడిక్కడే మృతి చెంది ంది. మృతదేహాన్ని 108లో స్దానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండండి



**నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆందోళన వ్యక్తం చేశారు. బంగాళఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తక్షణమే ప్రజల మధ్యకు వెళ్లి, సహాయక పునరావాస చర్యల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వర్షాల వల్ల ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. వర్షాల కారణంగా ఇళ్లల్లో నీరు చేరిన కుటుంబాలకు ఆహారం, తాగునీరు మందులు వంటి అవసరమైన సహాయాలను అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. వృద్దులు, గర్భిణీలు, చిన్న పిల్లలు వంటి బలహీన వర్గాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని అన్నారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా టీడీపీ ఎప్పుడూ వారి పక్కనే ఉంటుందని ప్రజల సమస్య లను తమ సమస్యలా భావిస్తామని అన్నారు. ఇది మన బాధ్యత మాత్రమే కాదు మానవతా ధర్మం కూడా అని అన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తన ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి అవసరమైన సహాయక చర్యలు అందించాలని అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు.

## స్మార్ట్ స్ట్రీట్ బజార్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త–వైద్యం :** మహిళా వ్యాపారులతో మాట్లాడిన మంత్రి, ఆయన కుమార్తె శరణిరాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా నెల్లూరు మైపాడు గేట్ సెంటర్లో సర్వాంగ సుందరంగా రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారి సహకారంతో స్మార్ట్ స్ట్రీట్ బజార్ రూపు దిద్దుకుంది. ఈ క్రమంలో బుధవారం మంత్రి నారాయణ, ఆయన కుమార్తె శరణి స్మార్ట్ స్ట్రీట్ బజార్ ను ఆకస్మికంగా సందర్శించారు. మహిళా వ్యాపారులతో వారు ఎంతో ఆప్యాయంగా మాట్లా డారు. బాగున్నారా, వ్యాపారాలు ఎలా జరుగుతున్నాయి, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఓ షాపులో మంత్రి నారాయణ కుమార్తె శరణి ఓ చీరను కొనుగోలు చేశారు. మహిళా వ్యాపారస్తులు అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారు ముందుకు కదిలారు. తమ షాపుల వద్దకు వచ్చిన మంత్రికి, ఆయన కుమార్తెకు వ్యాపారస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు



**నెల్లూరు క్రైమ్ అక్టోబర్ 22, ప్రభాతవార్త:** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఓ ప్రముఖ హోటల్‌లో జూదం ఆడుతున్న 18 మందిని చిన్న బజార్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు రూ. 2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎం రాము అనే వ్యక్తి ఈ జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జూదం నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా చిన్న బజార్ సీఐ చిట్టెం కోటేశ్వరరావు స్పష్టం చేశారు.

## వాహనదారులే మార్గదర్శకులు



**కలువాయి అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మానవతాదృక్పదంతో వాహనదారులే రోడ్లు మరమ్మత్తులు నిర్వహిస్తు రోడ్డు మార్గాన వస్తున్న వాహనాలకు జాగ్రత్తలను చెబుతు రోడ్డుపై ఏర్పడ్డ గుంటలకు మరమ్మత్తులు నిర్వహిస్తున్న సంఘటన బుధవారం కలువాయిలో చోటు చేసుకుంది. గతంలో రోడ్లపై ఏర్పడ్డ భారీ గుంతలకు ప్యేక్చర్ పనులు నిర్వహించగా అదే ప్రాంతంలో మరలా ఏర్పడ్డ గుంటలలో వర్షం కొరవడంతో వాహనదారులు రోడ్డు మార్గాన ప్రయాణిస్తు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది.ఈ సంఘటనపై సంబందిత అధికారులు ఏటు వంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆప్రాంత వాసులే,వాహనదారులు,పలు చోట్ల మరమ్మత్తులు నిర్వహించకుంటు పెద్దగోతులు ఏర్పాడ్డ ప్రదేశాలలో ఎర్ర జెండాలు ఏర్పాటుచేయడం రాళ్ళు అడ్డుగా పెట్టడం గమనార్హం ప్రత్యేకించి కలువాయి మార్గాన,సోమశిల పెంచలకోనకు వెళ్ళే కొత్త వాహనదారుల కష్టాలు వర్ణాతీతం,

## పొగనారు మళ్లపెంపకంలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

– పొగాకు బోర్డు అధికారి



**వలేటివారిపాలెం అక్టోబరు 22, ప్రభాతవార్త :** పొగనారుమడులు పెంపకంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కందుకూరు 27 వ పొగాకు వేలం కేంద్రం వేలం నిర్వహణాధికారి బి.చంద్ర శేఖర్ రైతులుకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపద్యంలో ఆయన సీనియర్ గ్రేడింగ్ అధికారి రాజగోపాల్‌తో కలిసి బుధవారం పోలినేనిపాలెం,యర్రారెడ్డిపాలెం, అమ్మపాలెం తదితర గ్రామాలలో పర్యటించారు.పొగనారుమడులను పరిశీలించారు.నారుమళ్ల సాగు లాభదాయకంగా ఉండడానికి చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు మెళుకవలు వివరించారు.అధిక వర్షపాత సమయంలో తేమ శాతం పెరగడంతో నారుమళ్లు చీడపీడలు ఆశిస్తాయన్నారు.దీంతో ఇవి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. వీటి నివారణకు నీరు నిలకడలేకుండా నారుమడి దిబ్బలను ఎత్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కుళ్ళు తెగులు, ఆకుమచ్చ తెగులు రాకుండా, విత్తనం విత్తడానికి కోంఫీన్ పద్ధతిలో విత్తనాన్ని శుద్ధి చేయాలన్నారు. నారు తీయు సమయములో మడిలో ఎక్కువ తేమ ఉంచరాదన్నారు. గ్రీన్ హౌస్ లో హార్దినింగ్ చేసి నారు నీటిలో రంగరించి, హార్డినింగ్ షీట్ ద్వారా నాటుకోవాలి. రీ సీడింగ్ చేసిన నారుమడిలో పాలీథీన్ సీట్ మరియు చుట్టూ మడులు ఏర్పాటు చేయాలి. ఈ పాలీథీన్ సీట్ పై నుండే నీరు నిలువుఉంచరాదన్నారు. నారును రక్షణ కల్పించే డ్రాప్కు పాలీథీన్ సీటు పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు.తెగుళ్ల నివారణకు తగిన క్రిమిసంహారక మందును తగుమోతాదులో వాడాలన్నారు.30 రోజుల లోపు నారుకు తెగుళ్లు ఉన్నపుడు రైడామైల్ 20 గ్రా. మరియు 1 గ్రా. ఫాంటాసానిక్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని చంద్రశేఖర్ అన్నారు. 30 రోజుల తర్వాత ఎక్రోబిన్ (అమిఫోర్) 5 మి.లీ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు.పురుగుల ఉధృతిగా ఉన్నపుడు ఎమామెక్టిన్ బెంజోయేట్ (ప్రోక్లేమ్) 5 గ్రా. 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన వివరించారు.

## అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం



**ముత్తుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని తాళ్ళపూడి వేదికసాయి బాబా మందిరంలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం నుంచి అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కార్యక్రమం నిర్వహణకర్త, అయ్యప్ప భక్తులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల నవంబర్ 20వ తేదీ వరకు మధ్యాహ్నం వేళ అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

## మహిళలకు పోష్ యాక్ట్ పై అవగాహన



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి బి. హేనసుజన్ పీడీ ఆదేశాలు మేరకు బుధవారం ఆ ప్రొటెక్షన్ ఆఫ్ విమెన్ ఫ్రం సెక్సువల్ హార్రెస్మెంట్ అట్ వర్క్ ప్లేస్ యాక్ట్ 2013 (పని ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపులు) పోష్ యాక్ట్ 2013కు సంబంధించి ఇండస్ట్రీస్‌లో ఐసీసీలు ఏర్పాటు గురించి అవగాహనా కార్యక్రమాలలో భాగంగా నెల్లూరులోని ఆల్ఫా మరిన్ సీ కంపెనీ, చంద్రశేఖర్ పురం, కొడవలూరు మండలం నందు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడి వర్కర్స్‌కి, హెచ్ఓడిలకి ఛైర్పర్సన్‌కి, ఐసీసీ కమిటీలు ఎందుకు ఏర్పాటు చేయాలి వాటి ముఖ్య ఉద్దేశం, అలాగే పని చేసే వర్కర్స్ కంప్లైంట్ ఎలా ఇవ్వాలి, ఏ సందర్భాలలో ఇవ్వాలి, ఆ కంప్లైంట్ షీ బాక్స్‌లో ఎలా అప్లోడ్ చేయాలి ఎంత సమయంలో పరిష్కరించాలని, ఏ విధంగా శిక్షలు ఉంటాయి అనే అంశాలపై వివరంగా తెలిపారు. అలాగే సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు, సిబర్ క్రైమ్స్ గురించి వివరించడం జరిగింది. ఇందులో నోడల్ ఆఫీసర్ బీవీ. అనురాధ, అధ్యక్షతన పోష్ యాక్ట్ 2013, ఐసీసీలు గురించి శిక్షలు చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంనకు అతిథిలుగా చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్, లేబర్ ఆఫీస్ ఏఎల్ఓ వెంకటేశ్వర్లు, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్‌కె. షహనాజ్, లీగల్ ఎం. ప్రశాంతి, ఎన్‌జిఓ చైల్డ్ ఆశ్రమం రామచంద్ర శరత్, ఆల్ఫా మెన్ డైరెక్టర్ మాధవి, ఛైర్పర్సన్ సుధాకర్, వారి సిబ్బంది, వర్కర్స్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**అనంతసాగరం, అక్టోబరు22, ప్రభాతవార్త :** వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అనంతసాగరం మంలంలోని పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని అనంతసాగరం మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. మండలంలో వెయ్యి ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుందన్నారు. నీటమునిగిన వరిపంటను తానే స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు.

## శైవక్షేత్రాల దర్శనానికి బస్సు ఏర్పాటు

**ఆత్మకూరు, అక్టోబరు22, ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలైన కాణిపాకం, వేలూరు (గోల్డెన్ టెంపుల్), అరుణాచలం, కంచి , తిరుత్తణి, శ్రీకాళహస్తి ఆలయాలను దర్శించుకునేందుకు ఏపిఎస్ ఆర్‌టిసి ఆత్మకూరు డిపో నుండి స్పెషల్ లగ్జరీ సర్వీసు ఏర్పాటు చేస్తున్నామని ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ శివకేశవ యాదవ్ తెలిపారు. ఈ స్పెషల్ సర్వీస్ సూపర్ లగ్జరీ బస్సు ఆత్మకూరు నుండి ఉదయం 9గంటలకు బయలుదేరికాణిపాకం, వేలూరు దర్శించుకొని అరుణాచలం చేరుతుందని, మరుసటరోజు సోమవారం కంచి, తిరుత్తణి, శ్రీకాళహస్తి దేవాలయాలను దర్శించుకొని రాత్రి 10గంటలకు ఆత్మకూరు చేరుతుందని ఆయన తెలిపారు. రానుపోను ప్రయాణచార్జీ ఒక్కొక్కరికి 1800రూపాయలు.కావున ఆసక్తి గల వారు ఆత్మకూరు పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ , ఆత్మకూరు డిపో, సెల్‌నెంబర్ 7382924753ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కాలువలు, చెరువుల వద్ద భద్రతా చర్యలు చేపట్టిన తహసీల్దార్, ఎస్సై



**దగదర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో.. ఐదు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దగదర్తి మండలంలో పలు గ్రామాల్లోని కాలువలు, చెరువులను తహసీల్దార్ పి.కృష్ణ, ఎస్సై జంపని కుమార్‌లు పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు కలుగుతాయని అప్రమత్తమయ్యారు. కాలువలు, చెరువులు వద్ద భద్రతా చర్యలను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు భరోసా చెప్పి ఏమైనా అవసరం ఉంటే తమకు తెలియపరచమని ఫోన్ నెంబర్లు ఇచ్చి.. గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బందిని గమనించి ఇబ్బందిగా ఉండే గ్రామాలు తెలియజేయాలని తహసీల్దార్ కృష్ణ ఆదేశించారు. అంతే కాకుండా రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కావలి వారి ఆదేశానుసారం 22వ తేదీ నుండి 25వ తేదీ వకు అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అందులోనూ సోమశిల బ్యారేజీ అధికంగా నీరు వచ్చి చేరింది. దాంతో గేట్లను ఎత్తివేయడంతో నీరు అధికంగా గ్రామాల్లోని చెరువులకు కాలువలకు నీరు చేరుకుంది. చెరువులు, కాలువలు కట్టలు తెగి ఆస్తినష్టం ప్రాణ నష్టం జరగకుండా దగదర్తి తహసీల్దార్ కార్యాలయంలోనే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని, ఏ గ్రామంలో ఎవరు ఇబ్బంది కలిగినా ఇక్కడికి వచ్చేలా చూస్తామని, 24 గంటలు అందుబాటులో ఉంటామని తహసీల్దార్ కృష్ణ తెలియజేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యల్లో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ముందంజ



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అండగా నిలుస్తున్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నేడు సుడిగాలి పర్యటన నిర్వహించారు. రూరల్ నియోజకవర్గంలోని 23,25వ డివిజన్‌లలో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాంతంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సూచించారు. ఈ సూచనల మేరకు గిరిధర్‌రెడ్డి ప్రజలతో సన్నిహితంగా మెలిగి, అవసరమైన సహాయం అందుబాటులో ఉంచుతున్నారు. నెల్లూరు రూరల్ ప్రజలకు ఎటువంటి అవసరమైనా ఎమ్మెల్యే కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జి చాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట(ఒరిస్సా) శ్రీనివాసులురెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు శేషు యాదవ్, టీడీపీ నాయకులు దోడక రమేష్, సైదులు, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లకోసం దరఖాస్తుచేయండి -ఎంపీడీవో



**వలేటివారిపాలెం అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండలంలోని ఇళ్లులేని నిరుపేదలంతా పక్కా ఇళ్లమంజూరుకు నవంబరు 5వ తేదీలోపు దరఖాస్తుచేయాలని స్థానిక ఎంపీడీవో వై శంకరరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం పక్కా ఇళ్లను మంజూరుచేయనుందని ఆయన అన్నారు. ఇందుకోసం అర్హులంతా నవంబర్ 5వతేదీలోపు గృహనిర్మాణశాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకో వాలని శంకరావు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

## కూలిన ఇల్లు ...తప్పిన ప్రమాదం



**జలదంకి, అక్టోబర్22, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతి పరిదిలోని టంకంవారిపాలెంలో బుదవారం గోసు గోపాల్‌కు చెందిన రెండుపోర్షన్ల ఇల్లు కూలిపోయింది.ఇటీవల కురుస్తున్న వర్షాలకు రేకులిల్లు ఉదయంవేళ ఒక్కసారిగ శబ్దంరావడంతో.భార్య సనీత వికలాంగుడైన భర్తగోపాల్‌ను అప్రమత్తంచేసి బయటకు పరుగులుతీసింది.ఆవెంటనే గోడకూలడం, నేలమట్టమవడం జరిగిపోయాయి.దీంతో పెద్ద ప్రమాదం తప్పి నట్లైంది.విషయం తెలుసుకున్న గ్రామస్తులు పరుగులు తీశారు.పరికించిచూసి దంపతులిద్దరు క్షేమంగ బయటవుండడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.ఈసంఘటనలో ఇంట్లోవున్న వస్తువులు పూర్తిగ దెబ్బతిన్నాయి.విషయం తెలుసుకున్న తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూఇన్స్పెక్టర్ నరసింహారావు గ్రామానికి వెళ్లి పరిశీలించారు.సంఘటనను గూర్చి గోపాల్ దంపతులను అడిగితెలుసుకున్నారు.నివేదికను పైఅదికారులకు అందజేస్తామని తెలిపాడు.అనంతరం ఎస్ఐ లతీవున్నీష తన సిబ్బందితో టంకంవారిపాలెంవెళ్ళి పరిశీలించింది.వివరాలను సేకరించింది.అప్రమత్తంగ వుండాలని సూసించింది.అదేగ్రామంలో మందపల్లి వెంకటేశ్వర్లుకు చెందిన పూరిల్లుపై పెద్ద చిల్లచెట్లు విరిగిపడడంతో ఇల్లు పాక్షికంగ దెబ్బతింది.

## రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణకు గురైన 700 ఎకరాల వక్ఫ్‌భూమిని స్వాధీనం చేసుకున్నాం



**నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త – వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రాష్ట్రంలోని 32వక్ఫ్ సంస్థల నూతన మేనేజింగ్ కమిటీలు, ముతవల్లీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వక్ఫ్ భూములు దేవుడి భూములని ముతవల్లీల భూముల కాదని ముతవల్లీలు కేవలం మేనేజర్లు మాత్రమేనని అన్నారు. వక్ఫ్ సంస్థలను రక్షించి, అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. వక్ఫ్ ఆస్తులను ఆదాయాన్ని పెంచి దానిని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని అన్నారు. మార్కెట్ విలువ పది వేలు ఉంటే వక్ఫ్ ఆస్తులను వెయ్యి, రెండు వేలకు అద్దెలకు ఇచ్చి ఉన్నారని, ఇది ముస్లిం సమాజానికి ద్రోహం చేయడమేనని అన్నారు. ఈ ఏడాది కాలంలో ఆక్రమణలకు గురైన 700 ఎకరాల వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకున్నామని, వైజాగ్‌లో 319 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించామని తెలిపారు. కర్నూలులో వక్ఫ్ ఆస్తి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేశామని తెలిపారు. కబ్జా దారుల కబంధహస్తాల్లో ఉండి ఎన్నో ఏళ్లుగా లీజుకు ఇవ్వని భూములను లీజుకు ఇచ్చామని వక్ఫ్‌బోర్డు ఆదాయాన్ని రెండింతలు పెంచామని తెలిపారు. ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగిస్తే ఏ చట్టం అయితే అమలవుతుందో, ముతవల్లీలకు ఆటంకం కలిగించినా అదే చట్టం అమలవుతుందని అన్నారు. ధైర్యంగా పని చేయాలని అన్నారు. తాలిం ఏ హునర్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 28 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, కేవలం టైలరింగ్‌తో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఆగవని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మేము ఉన్నా లేకున్నా ఈ కార్యక్రమం ఆగకుండా వ్యూహం రచిస్తున్నామని తెలిపారు. ప్రతి మేనేజింగ్ కమిటీ, ప్రతి ముతవల్లి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో 500 మంది ప్రతిభావంతులైన ముస్లిం విద్యార్థులను టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి ఇంటర్మీడియట్ విద్య అందించబోతున్నామని తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు సభ్యులు బెపారి జాకీర్ అహ్మద్, సీఈఓ మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

## జెసిబి తో డ్రైనేజీల్లో పూడికతీత



**బిట్రగుంట అక్టోబర్ 22 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట సెంటర్ నందు డ్రైనేజీల్లో వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి మురుగునీరు పారకుండా ఆ కారణంగా వచ్చే వర్షపు నీరు కాలవల్లోకి వెళ్లకుండా పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై ఇళ్లలోకి నీరు వస్తుండడంతో బుధవారం గ్రామ సర్పంచ్ గందూరు మంజుల, పంచాయతీ కార్యదర్శి జాలయ్య ఆధ్వర్యంలో జెసిబితో వ్యర్థాలను తొలగించారు దీంతో డ్రైనేజీలోని మురుగుతోపాటు వర్షపు నీరు కూడా సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. బోగోలు మేజర్ పంచాయతీలో కూడా వర్షపు నీరు నిల్వ ఉన్నచోటజెసిబి సహాయంతో కాలువలు తీసి వర్షపు నీరు తొలగిస్తున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** తుఫాను దృష్ట్యా నియోజకవర్గంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. అధికారులు త్వరితగతిన స్పందించి లోతట్టు ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అదే విధంగా మంచినీరు, ఆహారం అవసరమైన చోట్ల అందించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నియోజకవర్గంలోని చెరువులకు ఎంత మొత్తంలో నీరు వస్తుంది తెలుసుకుంటూ చెరువుల దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా ఎలక్ట్రికల్ అధికారులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహారించాలని సమస్య ఉన్న చోట సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి రాకూడదని, చిన్న పిల్లలను చెరువుల దగ్గరకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలియజేశారు. నియోజకవర్గంలోని అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరూ అందుబాటులో ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు.

## పద్మనాభ రెడ్డికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



**కావలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ స్వర్గీయ పాలవల్లి పద్మనాథరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఆయన ఉత్తరక్రియలు బుధవారం కావలి, వైకుంటపురంలోని వారి స్వగృహం నందు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేపట్టి అత్యంత సన్నిహితులు,శ్రేయోభిలాషి అయిన స్వర్గీయ పాలవల్లి పద్మనాభ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి బాధాతప్త హృదయంతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ సన్నపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కావలి ఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య దంపతులు, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల, సుకుమార్ రెడ్డి, అనంత బాలకృష్ణ రాజు, గోసల గోపాల్ రెడ్డి, గొట్టిపాటి కొండప నాయుడు, పలువుర పలువురు ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**కావలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కావలి పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడారు సమ్మెలో భాగంగా నవంబర్ మూడో తేదీ నుండి దశలవారీగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. పారిశుధ్య, ఇంజనీరింగ్ డ్రైవర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని తెలియజేశారు.పట్టణ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో అదనపు పని భారం కార్మికులపై పడుతుందని కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు. పురపాలక సంఘంలో కార్మికులకు బట్టలు, సబ్బులు ,నూనె, రైన్ కోట్లు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు జరపడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు.పర్మినెంట్ కార్మికులు పెండింగ్లో ఉన్న డి.ఏ బకాయిలను విడుదల చేయాలని మరణించిన కార్మికుల స్థానంలో తిరిగి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో నియమించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతాల నుండి యాక్సిస్ బ్యాంకు లోకి మళ్ళించుకోవాలని కమిషనర్లు ఒత్తిడి ఆపాలని డైలీ వేస్ కార్మికుల ఔట్సోర్సింగ్ లో తీసుకోవాలని డైలీ వేస్ కార్మికులకు జిల్లా కలెక్టర్ జీవో ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలియజేశారు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో నవంబర్ మూడో తేదీన సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై. ఆదినారాయణ, టి .వెంకటేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె.అంకయ్య, సిపిఐ నాయకులు దమ్ము. దుర్గాబాబు, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో చెరువులు మత్స్యకారపాలెంల పర్యటనలో తాసిల్దార్



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తోటపల్లి గూడూరు మండల తాసిల్దార్ వీరి సుదీర్ తాసిల్దార్ బుధవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో చెరువులు, మత్స్యకారపాలెంలను పర్యటించి పరిశీలించారు. గూడూరుచెరువు. చిన్న చెరుకూరు, ఈదూరు. కోదూరు,అలాగే వెంకన్నపాలెం, వెంకటేశ్వరపాలెం, రవీంద్ర మత్స్యకారపాలెం తదితర గ్రామాలకు వెళ్లి చెరువుల నీటి మట్టం, చెరువుల కట్టల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వర్షాల ప్రభావంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకునేందుకు గ్రామస్తులను నేరుగా కలుసుకున్నారు.ప్రత్యేకంగా రవీంద్ర మత్స్యకారపాలెంలోని, గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. అక్కడి సుమారుగా 75 కుటుంబాలు నివసిస్తుంటే అందులో కొంతమందికి. ఆధార్, రేషన్ కార్డులు లేవని తాసిల్దార్ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించారు. త్వరలో మెగా క్యాంప్ నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆధార్, రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.అదే విధంగా గిరిజనుల బాగోగులు, వసతులపై కూడా వివరాలు సేకరించారు. తుఫాన్ కారణంగా చెరువులు పొంగిపొర్లకుండా, నీరు గ్రామాల్లోకి చేరకుండా సంబంధిత సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో మండల సిబ్బంది, మత్స్యకార సంఘ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల పక్షపాతి ఐఏఎస్ శంకరన్



**కావలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** పీడిత ప్రజల పక్షపాతి, ఐఏఎస్ లకి ఆదర్శప్రాయుడు విశ్రాంత ఐఏఎస్ అధికారి స్వర్గీయ ఎస్.ఆర్ శంకరన్ అని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్ శంకరన్ 91వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయగిరి రోడ్ లో ఉన్న యస్.ఆర్ శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడారు ఎస్ ఆర్ శంకరన్ అక్టోబర్ 22వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరులో జన్మించారన్నారు.ఎస్ ఆర్ శంకరన్ ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్ ఉత్తీర్ణుడై ఏపీ క్యాడర్లో కలెక్టర్ గా వివిధ హోదాలలో పని చేసినారన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ గా,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా మరియు త్రిపుర రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసి నీతి నిజాయితీ నిరాడంబరంగా పనిచేసే మంచి పరిపాలనా దక్షుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన 1976 లో వెట్టి చాకిరి నిర్మూలనా చట్టాన్ని తీసుకువచ్చి పీడిత ప్రజలకు దళితులకు ఎంతగానో ఉపయోగపడినారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సంక్షేమం కొరకు జీవితాంతం కృషి చేసి ప్రజల చేత ప్రశంసలు పొందినారన్నారు.వీరిని యువ ఐఏఎస్ అధికారులు ఆదర్శంగా తీసుకుని పరిపాలన రంగానికి వన్నె తేవాలని కోరారు.

## వర్షపాతం హెచ్చరిక మండల అధికారులతో సమీక్ష



**కొడవలూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినందువలన రానున్న రోజుల్లో భారీ వర్షాలు రావడం సంభవి ంచును న్నవని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు మండల తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, ఎస్సై కోటిరెడ్డి పేర్కొ న్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండవలసిందిగా కోరారు. విద్యుత్ శాఖ అప్రమత్తం చేసి ఎక్కడైనా కరెంటు స్తంభాలు పడిపోతే వెంటనే సరిచేసి విద్యుత్తు పునరుద్ధరణ ,అదే విధంగా రోడ్డుపైన పెద్దపెద్ద చెట్లు పడితే వెంటనే చెట్లను తొలగించవలసిందిగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలి, లోతట్ట ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేదానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ప్రాథమిక పాఠశా లు శుభ్రపరచి మండల విద్యాశాఖ సిద్ధం చేయాలి, ఎక్కడైనా నీటి చెరువుల నిండిపోతే ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ అప్రమత్తంగా, ప్రజలకు నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడవలసిందిగా గ్రామీణ నీటి సరఫరా అధికారులు, విలేజ్ రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో గ్రామాల్లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు మండల అధికారులకు తెలియజేయాలి. మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండవలసిందిగా కూడా సూచించారు. 22 తేదీ నుండి 26 వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరోజు ఉదయం 8 నుండి సాయంత్రం 8 వరకు 8 నుండి ఉదయం 8 వరకు సమాచారం తెలుసుకుంటూ తెలియపరిచే అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోవూరు, అక్టోబరు 22ప్రభాతవార్త :** విస్తరంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగాపెన్నానది పరివాహకప్రాం తాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈమేర కు బుధవారం ఆయన పెన్నానది పరి వాహక ప్రాంతాల పరిధిలోని పోతిరె డ్డిపాలెం, పాటూరు, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంత కాలనీ వాసులతో మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఆయా ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవ్వరూ బయటకు రాకూడదన్నారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలను కానీ, మోటార్లను కానీ ప్రస్తుతం చేతితో తాకరాదన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేకంగా రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## శివాలయ కౌలు భూములకు వేలంపాట



**కోవూరు, అక్టోబరు 22ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధ వారం ఆలయానికి సంబంధించిన సాగుబడి భూములకు బహిరంగ వేలం పాటను ఆలయ కార్యనిర్వాహణ అధి కారి కృష్ణప్రసాద్, మనుబోలు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ అధి కారి పి. శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 482,483లో ఉన్న 6.90 ఎకరాలకు కౌలు వేలంపాట నిర్వహి ంచగా 1,15,000 రూపాయలకు దీనిని వేలంలో పాడుకున్నారు. అదేవిధంగా 559,560 సర్వే నెంబర్లలో ఉన్న 2.75 ఎకరాలను 1,32,000లకు సర్వే నెంబర్ 1161 నుంచి 1165 వరకు ఉన్న 9.70 ఎకరాలకు 1,13,000 రూపాయలు, సర్వే నెంబర్ 816, 817ఏ, 818 లో ఉన్న 7.70 ఎకరాలకు 1,36,000 రూపాయలు వేలంపాటలో పాడిన రైతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేలంపాటను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆమోదానికి లోబడి నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఈ భూములకు బకాయిలు ఉన్న రైతులను ఈ వేలంపాటలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో ఈ భూములు పాడుకుని బకాయిలు కట్టని రైతుకు సంబంధించి ఇప్పటికే కోర్టులో దావా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు ఉన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తాం



**కోవూరు, అక్టోబరు 22ప్రభాతవార్త :** కోవూరులోని వైసీపీ కార్యాలయంలో బుధవారం కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా పాటూరు పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువనేతలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని మండలంలో ముందుగా వారే వారికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేశారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని జిల్లా వైసీపీ రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి , పీఏసీ సభ్యుడు ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు ఈ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పాటూరు పంచాయతీకి 650 పత్రాలు ఇవ్వగా.. ఆ పంచాయతీకి సంబంధించిన వైసీపీ నాయకులంతా సమిష్టిగా కృషి చేసి వారికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేశారన్నారు. ఇదే విధంగా మండలంలోని అన్ని పంచాయతీలు ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, పార్టీ నేతలు డి. జనార్ధన్‌రెడ్డి, కేతా మల్లికార్జున, గ్రామ పార్టీ నాయకులు, అధ్యక్షులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**కావలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం కు సంబంధించి తుఫాను వివరాలు నిమిత్తము మండల పరిషత్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కావలి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికాణి చేవూరు శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కావలి రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు తుఫాను వివరాలను ఇక్కడ నుండి పంపడం మరియు సమాచారం ఇక్కడకు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ తుఫాను కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.కావలి మండల ప్రజా పరిషత్ సైక్లోన్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబర్ 63058 42276 ని సంప్రదించాలని ఆమె కోరారు. తుఫాన్ కారణంగా కావలి రూరల్ మండలం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ సురక్షత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. సముద్ర తీరప్రాంతాలలోని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని కోరారు.

## సుబ్బయ్య నాయుడుకు నివాళులర్పించిన మన్నెమాల



**కావలి, అక్టోబర్22, ప్రభాతవార్త:** మాదాల సుబ్బయ్య నాయుడు ఆకస్మికంగా మృతి చెందిన సందర్భ ంగాకావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి బుధవారం ఆత్మకూరు, పీరారెడ్డి పల్లి లోని మాదాల సుబ్బయ్య నాయుడు నివాసానికి వెళ్లి ఆయన భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఆయన పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరడం జరిగింద. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

